
నారాయణపేట శక్తిపీఠంలో..


ఊట్కూరులో


కోటకొండలో..


మద్దూర్‌లో వాసవి మాత పూజలో పాల్గొన్న మహిళలు

# మహిషాసురమర్దినిగా అమ్మవారు

సాక్షి, నెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రులను పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని వివిధ ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు కుంకుమార్చన చేశారు.

■ నారాయణపేట పట్టణంలోని చివరిరోజు శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు.. అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అదేవిధంగా శక్తిపీఠంలో హోమం, అన్నదానం చేశారు.

**నేడు విజయదశమి ర్యాలీ**

విజయదశమిని పురస్కరించుకొని శనివారం సాయంత్రం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు, తెలిపారు. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక మహంకాళి మందిరం నుంచి బారంబావి వరకు శోభాయాత్ర కొనసాగుతుందన్నారు.

■ మరికల్ మండలంలోని కన్యాకపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి భక్తులు తులభారం కార్యక్రమం నిర్వహించారు. అలాగే మల్లికార్జున స్వామి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించగా ఎంపీ డీకే అరుణ పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

■ కృష్ణా మండలం కున్సిలో పాలమ్మ గుడిలో నవరాత్రి సందర్భంగా అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అంజప్పగౌడ్, సోమశేఖర్‌గౌడ్, నర్సప్ప, శరణ్‌గౌడ, రాంచందర్‌మాస్టర్, సుదర్శన్, కుర్వబాల్‌రాజ్, జనార్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

■ ఊట్కూరులోని భవాని మందిర్‌లో శుక్రవారం చివరిరోజు అమ్మవారు మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు.. ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమార్చన, పూజలుచేసి అన్నదానం చేశారు.

■ కోస్గి పట్టణంలోని ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ మేరకు.. అమ్మవారు మహిషాసుర మర్ధినిగా భక్తుల పూజలు అందుకున్నారు.

■ ధన్వాడలో అమ్మవారిని మహిషాసురమర్ధినిగా అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రజకసంఘం, మారుతినగర్‌లో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాల వద్ద ఎంపీ డీకే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ధన్వాడలో..


మరికల్‌లో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు


మరికల్‌లో అమ్మవారి తులాభారం నిర్వహిస్తున్న భక్తులు


పేటలో మాలలాంభికాదేవిగా..


కృష్ణా మండలం కున్సిలో పూజల్లో పాల్గొన్న భక్తులు


దామరగిద్దలో..

# కనుల పండువగా శివపార్వతుల కల్యాణం


శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నారాయణపేట రూరల్ : పట్టణంలోని సరాఫ్‌బజార్ శ్రీ బసవేశ్వరస్వామి ఆలయం వద్ద దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి శివపార్వతుల కల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మేరకు.. కన్యాదానం, ఒడినింపే కార్యక్రమాలు కనుల పండువగా చేశారు. భక్తులు హాజరై కల్యాణాన్ని వీక్షించి అమ్మ, స్వామివారి కృపాకు పాత్రులయ్యారు. సభ్యులు సందీప్‌మిస్కిన్, మణిమోది, శేఖర్, అశోక్, విశ్వనాథ్, రఘురామయ్యగౌడ్, రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

**చౌదేశ్వరి ఆలయంలో కన్యాపూజ**

నారాయణపేట పట్టణంలోని బ్రహ్మణ్ వాడి చౌడేశ్వరి ఆలయంలో చిన్నారులకు మార్వాడి మహిళలు కన్యపూజ నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ్ బట్టడ్ చేతుల మీదుగా చిన్నారులకు కానుకలు, ప్రసాద వితరణ చేశారు.

## భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ


కోస్గిలో ఆయుధ పూజలో ఏఈ, సిబ్బంది

కోస్గి: విజయ దశమిని పురస్కరించుకొని నిర్వహించే వేడుకల్లో భాగంగా శుక్రవారం గుండుమాల్ మండల పరిధిలోని అమ్లికుంట్ల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందించేలా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు. ట్రాన్స్‌కో ఏఈ భానోదయ్, లైన్‌మేన్లు అరుణ్ కుమార్, బాలకృష్ణ, కేశవులు, రాఘవేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ స్టేషన్‌లో..**

మాగనూర్: విజయ దశమిని పురస్కరించుకొని నిర్వహించే వేడుకల్లో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ పి. అశోక్‌బాబు వాహనాలకు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ మేరక.. మండల ప్రజలకు దుర్గామాత ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎస్ మన్నన్, పోలీస్ కానిస్టేబుల్ సాయి, నీలయ్య, నర్సింహ, రవీందర్, ఖాజా పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ సభ్యురాలి నియామకంపై హర్షం


కమిషన్ సభ్యురాలిని కలిసిన నాయకులు

మరికల్: తెలంగాణ ఉద్యమ కారిణి గంగుల బాలలక్ష్మిని బీసీ కమిషన్ సభ్యురాలిగా నియమించడం హర్షించదగ్గ విషయమని బీసీ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం బీసీ ఐక్యవేదిక రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామంజనేయులు, కో–శాధికారి రంగప్ప, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజు, లింగంగౌడ్, జనార్ధన్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సన్మానం పొందిన గురువులతో పూర్వ విద్యార్థులు

కోస్గి: గుండుమాల్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 1989–90లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం స్థానిక ఏబీకే ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు. వివిధ రంగాల్లో స్థిరపడ్డవారు మరోమారు కలుసుకొని తమ తమ సాధకబాధకాలను చర్చించుకొని మురిసిపోయారు. సన్మానం పొందిన గురువులు పూర్వ విద్యార్థులను అభినందించారు.

## క్లుప్తంగా

### ఉపాధి పనుల పరిశీలన

మద్దూరు: మండలంలోని లింగల్‌చేడ్, కొత్తపల్లి గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం సభ్యులు ప్రవీణ్‌పాటిల్, మధుసూదన్ దేశ్‌పాండే శుక్రవారం పరిశీలించారు. ఈ రెండు గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనులు, మహిళ సంఘాల పనితీరు, రుణాలు పొందిన లబ్ధిదారులు చేస్తున్న వ్యాపారాలు, గ్రామంలో పింఛన్లు పొందుతున్న వారి మనోగతాలను, గ్రామపంచాయతీ జరిగే పనులు, రిజిస్ట్రర్ల పరిశీలన చేపట్టారు. ఎంపీడీఓ నర్సింహారెడ్డి, ఎంపీఓ రామన్న, డీపీఎంలు అనంద్, రాము, ఎపీఎం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### సీసీఐ ద్వారా కొనుగోలు చేపట్టాలి

ఊట్కూరు: ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు సుదర్శన్‌రెడ్డి కోరారు. శుక్రవారం రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. వెంకటయ్య, రాములప్ప, అంజయ్య, ప్రవీణ్‌కాంత్, మహిపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

### హామీల అమల్లో విఫలం

నారాయణపేట: కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి విమర్శించారు. శుక్రవారం మండల కార్యవర్గ సమావేశాన్ని స్థానిక భగత్ సింగ్ భవన్‌లో నిర్వహించారు.. వారు మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు దాదాపు 42 లక్షల మంది రైతులకు రావాల్సి ఉండగా మూడు విడతలుగా 22.37లక్షల మంది రైతులకు మాత్రమే చేశారన్నారు. నాయకులు బాలకృష్ణ, సుభాష్, అంజి, వెంకటయ్య, హన్మంతు, కనకప్ప, అశోక్ పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ


పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలోని మంతన్‌గోడ్, సామాన్‌పల్లి గ్రామాల్లో గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాలని లబ్ధిదారులకు ఆయన అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలుచేసి పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. గ్రామంలో 474మందికి ప్రొసీడింగ్‌లు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఏఓ మిథిన్‌చక్రవర్తి, ఏఈ రామకృష్ణ, ఎంపీడీఓ రమేష్ పాల్గొన్నారు.

**సమస్య పరిష్కరిస్తాం**

పట్టణంలోని గురుకుల పాఠశాల పార్ట్‌టైం ఉపాధ్యాయులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడారు.. . మూడు రోజుల్లో సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యను పరిష్కరిస్తానని ఉపాధ్యాయులకు తెలియజేశారు. వెంకటేష్, బస్వరాజు, ఆంజనేయులు, విజయ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



మరికల్: మండలంలోని వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులుగా ఎంపికైనా బిందు, కమలకార్, నర్సింహ, అంజప్ప, శివరాజ్, ఎంబీబీఎస్ సీట్లు సాధించిన మండలానికి చెందిన అవినాష్, నవ్యశ్రీని సన్మానించి భవిష్యత్‌లో వారు మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు చంద్రప్ప, నర్సింహులు, లక్ష్మన్, కుర్మయ్య, మోహన్, రాములు, తిరుపతయ్య, చెన్నయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యతను కాపాడాలి


కవాతు నిర్వహిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

మరికల్: దేశ సమైక్యతను కాపాడేందుకు ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తుందని ముఖ్య వక్తలుగా హాజరైన విభాగ్ సంఘచాలక్ ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రిటైర్డ్ జీహెచ్‌ఎం సుందరయ్యశర్మ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శుక్రవారం మండలంలో కవాతు నిర్వహించారు. ఈమేరకు.. వారు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని జాగృతంచేసి, హిందువుల్లో దేశభక్తి పెంచాలనే ఉద్దేశంతో ఆర్‌ఎస్‌ఎస్ కవాతు నిర్వహించారు. దేశం, ధర్మంపై ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఉండాలని సూచించారు. రాజేష్, రవి, అనిల్, నరేష్‌గౌడ్, నిఖిల్, రమేష్, వెంకటేష్, వేణు, శివ తదితరులు పాల్గొన్నారు.

## మహ్మద్ ప్రవక్త ప్రవచనాలు ఆచరణీయం

ఊట్కూరు: మహ్మద్ ప్రవక్త జనావళికి ఆచరణీయమని జమాతే ఇస్లామిక్ హింద్ నాయకులు అబ్దుల్ రషీద్ అన్నారు. శనివారం మండలంలోని మదర్సాలో సమావేశాన్ని నిర్వహించారు. జనావళికి ఎన్నో మార్గదర్శకాలు సూచించడం జరిగిందని, అవి పాటించిన వారు సుఖశాంతులతో ఉంటారన్నారు. పరమత సహనం ఉండాలని, పరోపకారిగా జీవించాలని, దానధర్మాలు చేయాలన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, అరవింద్‌కుమార్, భాస్కర్, నాయకులు సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, మన్సూర్ అలీ, బాషా పాల్గొన్నారు.

## వ్యతిరేక విధానాలు ఎండగట్టాలి..

దామరగిద్ద: ఆర్థిక దోపిడి, సామాజిక దౌర్జన్యాలను సమర శీలంగా ఎదుర్కొవాలని సీపీఎం రాష్ట్ర నాయకులు భూపాల్, ఆ పార్టీ కార్యదర్శి సభ్యుడు సాగర్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని క్యాతన్‌పల్లిలో నిర్వహించిన మహాసభలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్నే మార్చాలని కుట్ర చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి, గోపాల్, అంజిలయ్యగౌడ్, బాల్‌రాం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలు ప్రారంభం

మక్తల్: మండల కేంద్రంలోని పారేవుల గ్రామంలో విజయదశమి పండగ సందర్భంగా శుక్రవారం వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తనయుడు అచ్యుతరామ్ ప్రాంరంభించారు. అనంతరం యువకులు క్రీడలు నిర్వహించడంపై స్నేహభావం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, అశిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మణివర్ధన్, వాకిటి అంజి, పరుశరాం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబరాలు


మహాత్మాగాంధీ కాలనీలో బతుకమ్మలతో మహిళలు

మద్దూరు: మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ కాలనీలో బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌడేశ్వరీదేవి ఆలయం ఎదుట తీరొక్కపూలతో పెద్ద బతుకమ్మను అలకరించి ఆటపాటలో మహిళలు బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. అలాగే కన్యకాపరమేశ్వరి ఆలయలంలో ఆర్యవైశ్య మహిళలు బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు. అనంతరం స్థానిక కాచెరువులో నిమజ్జనం చేశారు.


**ఉద్యోగ అవకాశాలు**

సాక్షి దినపత్రికకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల మరియు నాగర్‌కర్నూల్ జిల్లాలలో SR లుగా పనిచేయుటకు ఇంటర్ లేదా డిగ్రీ అర్హత కలిగి 21 సం॥ నిండిన యువకులు కావలెను.

ఇంటర్వ్యూ : 15-10-2024 మంగళవారం ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు

అర్హత కల్గిన అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈ క్రింది అడ్రస్ నందు సంప్రదించగలరు.

నోట్ : ఇతర దినపత్రికలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సాక్షి యూనిట్ కార్యాలయము : అమిస్తాపూర్ గ్రా॥, భూత్పూర్ మం॥, మహబూబ్‌నగర్ జిల్లా సెల్ : 9618066349











మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్ ఫ్రీ నెం.: 1800 270 1083
నారాయణపేట జి. వెంకటేష్ గౌడ్ - 96666 52077
మక్తల్ మహేష్ - 83099 46853
కోస్గి బి. రమేష్ - 99486 98552

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

యాడ్స్ మేనేజర్ 9951602829
జావిద్ : 90109 62007